## ఎన్నికల విధులను పక్కాగా నిర్వర్తించాలి

◆ కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

వనపర్తి, అక్టోబర్ 18: నోడల్ అధికారులు తమకు అప్పగించిన ఎన్నికల బాధ్యతలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని ఎన్నికలకు సంబంధించిన నోడల్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విధులపై అశ్రద్ధ కనబరిస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మీడియా సర్టిఫికేషన్ అండ్ మానటరింగ్ కమిటీ బాధ్యతలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. 24/7 టీవీలో వచ్చే వీడియో, పత్రికా ప్రకటనలు, పెయిడ్ న్యూస్‌పై ప్రత్యేక నిఘా పెట్టాలని రోజువారీగా నివేదికను అందజేయాలన్నారు. ఎన్నికల వ్యయ కమిటీ, సర్వీలియన్ టీం, ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు విధులను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి తిరుపతిరావు, ఆర్డీవో పద్మావతి, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల ఖర్చులకు విరాళం

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఎన్నికల ఖర్చు నిమిత్తం బీఆర్‌ఎస్ బీసీసెల్ విభాగ సభ్యులు లోకా జీవు రూ.5వేల నగదును మంత్రి నిరంజన్‌రెడ్డికి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇతర అవసరాల నిమిత్తం అయ్యే ఖర్చుకు తమవంతు బాధ్యతగా విరాళాన్ని అందజేసినట్లు పేర్కొన్నారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తున్న దృశ్యం

## ఘనంగా డీఎడ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

వనపర్తి టౌన్, అక్టోబర్ 18 : జిల్లా కేంద్రంలోని ఉషోదయ వృత్తి విద్య కళాశాలకు చెందిన 2008-10 విద్యా సంవత్సరంలో విద్యాభ్యాసం పూర్తిచేసుకున్న డీఎడ్ విద్యార్థులు బుధవారం ప్రియ మినీ ఫంక్షన్‌హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ముందుగా ఉపాధ్యాయ శిక్షణలోని జ్ఞాపకాలను వారు గుర్తుచేసుకుని సంతోషంగా గడిపారు. ఈ సమ్మేళనానికి కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కానమోని కృష్ణయ్య అధ్యక్షత వహించారు. అనంతరం ఆనాటి అధ్యాపకులను పూర్వ విద్యార్థులు సన్మానించారు. ఈ సమ్మేళనంలో కళాశాల ప్రిన్సిపాల్ వేణుమూర్తి, అధ్యాపకులు ప్రసాద్, బాలరాజు, నాన్ టీచింగ్ సిబ్బంది వెంకటేశ్, వీరేశ్, పూర్వ విద్యార్థులు స్వాతి, దస్తగిరి, చంద్రకళ, చంద్రశేఖర్, మధు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యులకు అండగా బీఆర్‌ఎస్

- రూ.200 పింఛన్‌ను రూ.5వేలకు పెంచాం
- ప్రతి కుటుంబానికి కేసీఆర్ బీమా
- వంట భారం తగ్గించేందుకు రూ.400లకే సిలిండర్
- వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- జిల్లా కేంద్రంలోని వార్డుల్లో మంత్రి ఎన్నికల ప్రచారం

వనపర్తి,అక్టోబర్ 18 : సామాన్యులకు అండగా నిలిచిన ప్రభుత్వం బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని పోచమ్మ వీధిలో 3వ వార్డులో మంగళవారం రాత్రి వార్డు నిద్ర చేసిన అనంతరం బుధవారం ఉదయం 1,2 వార్డుల్లో మంత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత ప్రభుత్వాలు వృద్ధులకు అరకొర పింఛన్ అందజేసేవని, తెలంగాణ ప్రభుత్వం వచ్చాక సీఎం కేసీఆర్ వృద్ధులు గౌరవప్రదంగా బతకాలని రూ.2,016పింఛన్ అందజేస్తున్నారని తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారం లోకివచ్చిన వెంటనే రూ.5 వేల వరకు పెంచి అందిస్తారన్నారు. అలాగే దివ్యాంగులకు గతంలో రూ.500 పింఛన్ ఉండేదని దానిని ప్రస్తుతం రూ.4016లకు పెంచారని, మళ్లీ ప్రభుత్వం ఏర్పడాక దానిని కూడా రూ.6వేలకు పెంచనున్నట్లు తెలిపారు. బడుగు, బలహీన కుటుంబాలకు వంట భారం తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం తరపున సిలిండర్‌ను కేవలం రూ.400లకే అందించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో రైతు కుటుంబానికి అందిస్తున్న రైతు బీమా మాదిరిగానే ప్రతి కుటుంబానికి ధీమాను కల్పించాలన్న సంకల్పంతో కేసీఆర్ బీమా పథకం ద్వారా రూ.5లక్షల ఇన్సూరెన్స్ తీసుకోస్తున్నట్లు తెలిపారు. అలాగే రేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు ఇక నుంచి సన్న బియ్యం అందించనున్నట్లు తెలిపారు. జిల్లాకేంద్రంలో అన్యాక్రాంతమైన చెరువులను పునరుద్ధరించి ట్యాంక్‌బండ్‌లుగా మార్చామన్నారు. మున్సిపాలిటీ పరిధిలో మరుగునపడిన స్థలాలను పార్కులుగా తీర్చిదిద్దామన్నారు. వాటిలో 11పార్కులను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడమేక వాటిలో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయించామన్నారు. ప్రజల దాహార్తినీ తీర్చేందుకు రూ.425కోట్లతో మిషన్ భగీరథ పథకం ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నామన్నారు. సామాన్యుల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పరిపాలన సాగిస్తున్నారన్నారు. నియోజకవర్గ ప్రజల జీవన ప్రమాణాలు పెంచే విధంగా మౌలిక వసతుల కల్పనలో వనపర్తి ముందు వరుసలో ఉందన్నారు. ఈఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కి అండగా నిలవాలని, ప్రజల ఆశీర్వాదం ఉండాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, వార్డు కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి



వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

### బీఆర్‌ఎస్‌లో చేరిన విద్యార్థి ఉద్యమనేత

వనపర్తి, అక్టోబర్ 18 : తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి జిల్లాలో కీలకంగా పనిచేసిన విద్యార్థినేత వనపర్తి మండలం చిమనగుంటపల్లికి చెందిన ఉదయ్‌కిరణ్ బుధవారం మంత్రి నివాసంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ముందుగా మంత్రి నిరంజన్‌రెడ్డి స్వయంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కీలకంగా పని చేయాలని, ప్రభుత్వ మ్యానిఫెస్టోను ప్రతి గడపకూ తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యువనాయకులు పాల్గొన్నారు.

# మంత్రి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

- జోరుగా బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం
- తెలంగాణ పథకాలు, మ్యానిఫెస్టోను వివరించి ఓటు అభ్యర్థన

ఖిల్లాఘణపురం, అక్టోబర్ 18 : త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ బలపర్చిన వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య పిలుపునిచ్చారు. మండల నాయకులతో కలిసి మండలంలోని దొంటికుంటతండా, మానాజీపేట, మల్కాపూర్, గట్టుకాడిపల్లి, షాపూర్, రోడ్డుమీది తండా, తిర్మలాయపల్లి, వెంకటాంపల్లి, ఆగారం, కమాలొద్దీన్‌పూర్, అంతాయపల్లి గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి ఓటును అభ్యర్థిస్తు ముందుకుసాగుతున్నామన్నారు. తెలంగాణరాష్ట్రం ఏర్పాటయ్యాక వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, ఖిల్లాకు కృష్ణా నీటిని తీసుకొచ్చి బీడు భూములను సాగులోకి తీసుకొచ్చారన్నారు. గత ఎన్నికల్లో మంత్రి నిరంజన్‌రెడ్డికి ఇచ్చిన మెజార్టీ కంటే రానున్న ఎన్నికల్లో రెట్టింపు మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. సీఎం కేసీఆర్ చేతుల మీదుగా బీ ఫాం తీసుకున్న మంత్రి నేరుగా గట్టుకాడిపల్లికి చేరుకొని వెంకటేశ్వర ఆలయంలో పూజలు చేసి ఎన్నికల్లోకి అడుగుపెట్టారని గుర్తుచేశారు. అభివృద్ధి ప్రదాతను గెలిపించుకొని ఖిల్లా ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. మంత్రి గెలుపునకు ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరమణ, రాష్ట్ర ఆయిల్‌ఫాం డైరెక్టర్ లక్ష్మారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఖిల్లాఘణపురం మండలంలో ప్రచారంలో పాల్గొన్న నాయకులు



జగత్‌పల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

### పెద్దమందడి మండలంలో..

పెద్దమందడి, అక్టోబర్ 18 : రానున్న ఎన్నికల్లో భాగంగా బుధవారం మండల కేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఓటును అభ్యర్థిసున్నారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి , వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజల మ్యానిఫెస్టోగా రూపొందించారని ప్రతిఒక్కరూ బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

NAMASTHE TELANGANA CLASSIFIEDS

**PLOT FOR SALE**

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై ‘1’ లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.
**Cont. 7799955358, 7799955357**
NT-MBNR

**WANTED**

★ సోనాలికా షోరూం శ్రీలక్ష్మీ ట్రాక్టర్స్ కల్వకుర్తిలో పని చేయుటకు సేల్స్‌మెన్లు, రిసెప్షనిస్ట్ (లేడిస్) కావలెను. **Call +91 9059899575, 9885781835, 9398226899**
NT-MBNR

★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

**PLOT FOR SALE**

★ కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.
NT-310400

**CHANGE OF NAME**

★ I, KATHAL HUSSAIN, S/o. Sardhar Ahmed, R/o. H.No. 1-121/A, Ankilla (Vi), Koialkonda-Mandal, Mahabubnagar Dist.-509 371, TS, have Changed My Name as MD KATHAL HUSSAIN.
NT-320254

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794